# రద్దుచేసిన జివో నెంబరు.3ను వెంటనే పునరుద్ధరించాలి

**: ఐటిడిఏలోని టీచర్ పోస్టులను చెంచులకు కేటాయించాలి : శిశుసంక్షేమశాఖ మంత్రిని కోరిన విటిడిఏ నాయకులు**



**పగిడ్యాల, ఆగస్టు 20, ప్రభాతవార్త :** రద్దుచేసిన జివో నెంబరు 3ను వెంటనే రద్దుచేసి ఐటిడిఏలోని టీచర్ పోస్టులను చెంచులకు కేటాయించాలనీ కోరుతూ మంగళవారం శిశుసంక్షేమ శాఖ మం త్రి శ్రీమతి గుమ్మడి సంధ్యారాణికి వినతిపత్రం సమర్పించినట్లు విటిడిఏ అధ్యక్షులు పగిడ్యాల సుంకన్న, నందికొట్కూరు అధ్యక్షులు రాముడు తెలిపారు. బుధవారం వారు మండల కేంద్రమైన పగిడ్యాలలో వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా నందికొట్కూరు, పగిడ్యాల మండలం చెంచుకాలనీలకు నిరుద్యోగులము 2025 డిఎస్‌సి రాశామనీ ఐటిడిఏ స్థాపించిన నాటి నుండి ఐటిడిఏ పరిధిలో ఉన్న జివివికె.అప్పటి నుండి డిఎస్‌సి ద్వారా కానీ ప్రత్యేక డిఎస్‌సితో చెంచులకు మాత్రమే టీచర్ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ 2025 డిఎస్‌సి నోటిఫికేషన్‌లో చెంచులకు కేటాయించిన ఉద్యోగాలు జనరల్‌లో కలపడం విచారకరమనీ, అదేవిధంగా సిఎం చంద్రబాబు నాయుడు జివో నెంబరు 3ను ఇచ్చారన్నారు. ఆర్థికంగా నాగరికతకు దూరంగా ఉన్న వారము కావున చెంచుగూడెలలో కొంతమంది బాగా చువుకున్న వారికి ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మిగిలి పోతున్నారన్నారు. కావున రద్దు చేసిన జివో నెంబరు 3ని పునరుద్ధరించాలన్నారు. ఎం.వెంకటేశ్వర్లు బిఎస్‌సి బిఇడి, సి.సవారన్న ఎంఏ, ఎంఈడి, పి.స్వేతన బికాం, డిఎడ్, ఎం. తేజశ్విని బికాం, డిఎడ్, సి. అశ్వని డిఎడ్ చేశారని వీరికి టీచర్ పోస్టులు కల్పించాలనీ, అదేవిధంగా ఎస్టీ జనరల్ లో ఉన్న సుగాలి ఎరుకలి అభ్యర్థులు ముమ్మలను ముందుకు రానివ్వకుండా ఉన్నారన్నారు. కావున ఆర్థిక పరిస్థితి గుర్తించి ఆదివాసి గిరిజనులైన చెంచులకు ఉద్యోగాలు ఇవ్వాలనీ శిశుసంక్షేమ మంత్రి శ్రీమతి గుమ్మడి సంధ్యారాణికి వివరించడం జరిగిందనీ సానుకూలంగా స్పందించారనీ వారు తెలిపారు.

## శ్రీ మఠం హుండీ ఆదాయం రూ.3.35 కోట్లు



**మంత్రాలయం, ఆగస్టు20, ప్రభాతవార్త ;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి ఆగస్టు నెలకుగానూ రూ.3,35,31,756 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీ మఠం మేనేజర్ ఎస్.కె.శ్రీనివాసరావు బుధవారం విలేకరులకు తెలిపారు. 22 రోజులకు గానూ భక్తులు కానుకల రూపంలో స్వామివారికి సమర్పించినట్లు తెలిపారు. బంగారం 74 గ్రాములు, వెండి 1440 గ్రాములు, హుండీ రూపంలో వచ్చినట్లు తెలిపారు. ఈ నగదును శ్రీ మఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు.

## వాస్మోల్ సేవించిన మహిళ కోలుకోలేక మృతి



**రుద్రవరం, ఆగస్టు 20, ప్రభాతవార్త :** మండలంలోని ఆలమూరు గ్రామానికి చెందిన లక్ష్మీ(37) అనే వివాహిత చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందినట్లు ఎస్ఐ మహమ్మద్‌రఫీ తెలిపారు. ఆయన బుధవారం మాట్లాడుతూ మండలంలోని ఆలమూరు గ్రామానికి చెందిన లక్ష్మీ మద్యానికి బానిసై మద్యం మానలేక జీవితంపై విరక్తి చెంది ఈనెల 19న వాస్మోల్‌ను సేవించిందన్నారు. కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందిందన్నారు. మృతురాలుకు భర్త సుబ్బనరసయ్య, ఇద్దరు సంతానం ఉన్నారన్నారు. సోదరుడు వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉద్యాన తోటలు పంట నమోదు చేసుకోవాలి



**కొత్తపల్లె. ఆగష్టు 20, ప్రభాతవార్తః** ఉద్యాన పంటలు వేసిన రైతులందరు తప్పనిసరిగా పంట నమోదుచేసుకోవాలని ఉద్యానశాఖాధికారి కె చందన రైతులకు సూచించారు. ఆమె బుధవారం మండల పరిధిలోని బావపురం గ్రామంలో ఉల్లి, బెండ, టమోట పంటలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉద్యానపంటలు డ్రిప్ సిస్టం ద్వారా సాగుచేసుకోవాలని అప్పుడే అధిక దిగుబడి నాణ్యత ధర లబిస్తాయన్నారు. వర్షాలు అగినందు వల్ల వెంటనే పొలాల్లో నుంచి నీరు బయటకు పంపి పంటలకు కార్బడిజం 1 గ్రా లీటరు నీటి చొప్పున పిచికారి చేయాలన్నారు. పసుపు మరియు ఉల్లి పంటల్లో కుళ్ల రోగాన్ని నివారించడానికి మెటాలక్సిల్ 1 ఎంఎల్ లీటరు నీటి చొప్పున మొదలు, వేరు వ్యవస్థ తడిచేవిధంగా పోసుకోవాలన్నారు. ఉద్యానశాఖలో కూరగాయపంటలకు సబ్సిడిలున్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పత్తి పంట రక్షణకు చర్యలు తీసుకోవాలి

**– సీనియర్ శాస్త్రవేత్త సుజాతమ్మ – పత్తి పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు**



**దేవనకొండ, ఆగస్టు20, ప్రభాతవార్త;** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పత్తి పంటను రైతులు రక్షించుకోవాలని కర్నూలు ఏరువాక కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త సుజాతమ్మ సూచించారు. బుధవారం దేవనకొండలోని పత్తి పంటలను ఆమె పరిశీలించారు. రైతులకు పలు సూచనలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ నీటి ముంపుకు గురైన బరువు నేలల్లో నానో యూరియా 2.5 ఎం.ఎల్. ఒక లీటర్ నీటికి (500 ఎం.ఎల్/ఎకరా) కలిపి పిచికారి చేసుకోవడం వల్ల పంట రికవరీ కావడం జరుగుతుందన్నారు. అలాగే పత్తి పూత పిందె రాలకుండా ప్లానోఫిక్స్ 1 ఎం.ఎల్/5 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. కాయ పగుళ్ల రాకుండా బోరాన్ సూక్ష్మ పోషకాన్ని 1.5 గ్రాముల / ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.శాస్త్రవేత్త మోహన్ విష్ణువర్ధన్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కేవీకే బనవాసి రాఘవేంద్రచౌదరి, ఏఓ ఉషారాణి, ఏఈఓ మల్లికార్జున, వీపీఏ కళావతి భాయి పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే దోమలను అరికట్టవచ్చు



**చాగలమర్రి, ఆగస్టు 20, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగ ఉంచుకున్నప్పుడే దోమల నివారణ సాధ్యమవుతుందని ఆళ్లగడ్డ మలేరియా సబ్‌యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి తెలిపారు. చాగలమర్రి పట్టణంలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా స్థానిక వైద్యసిబ్బందితో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆడ ఎనాఫిలస్ దోమ కుట్టడం వల్ల మానవులకు మలేరియా వ్యాధి వ్యాపిస్తుందనే విషయాన్ని సర్‌రోనాల్డ్ రాస్ 1897 ఆగస్టు 20న కనుగొన్నారన్నారు.ఆరోజును గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగస్తు 20న ప్రపంచదోమల దినోత్సవం జరుపుకొంటున్నామన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సోకే అవకాశముందని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు అవగాహన కల్పించారు.వైద్యులు అంజలి, సిహెచ్ఓ రమణమ్మ,సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మనోహర్, ల్యాబ్‌టెక్నిషియన్ నాయక్, పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో శ్రీకృష్ణుని గ్రామోత్సవం

**కొలిమిగుండ్ల, ఆగష్టు 20, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలో గత ఐదు రోజుల నుండి త్రైత సిద్దాంత హిందూ జ్ఞానవేదిక వారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి బుధవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించి సాయంత్రం శ్రీకృష్ణుని విగ్రహాన్ని గ్రామంలో డంపు వాయిద్యాల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు చేసుకుంటూ మండలంలోని త్రైత సిద్ధాంతులందరు ఈకార్యక్రమంలో పాల్గొని ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు.

## దుర్గాప్రసాద్‌కు సేవా భూషణ్ అవార్డు అందజేత

**ఆలూరు, ఆగస్టు20, ప్రభాతవార్త;**




సామాజిక సేవలను గుర్తించి తెలుగు కళా రత్నాలు సంస్కృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో అవార్డును బహుజన టైమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ దుర్గా ప్రసాద్‌కు సేవా భూషణ్ అవార్డును అందుకున్నారు. ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ విజయ సంకల్పం ప్రసాద్ అవార్డు అందజేశారు. తెలుగు భాషా విశిష్టతను సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందించిన తెలుగు తేజమై వెలిగిపోతూ సాహితీ సంస్కృతి రంగంలో ఒక ప్రభంజనం సృష్టిస్తున్న ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్యసేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగు కళ రత్నాలు సాంస్కృతిక సేవ సంస్థ వారి జాతీయ కవి సమ్మేళనం అవార్డు ప్రధానంగా సంగీత విభావరి నేతృత్వంలో విజయవాడలో ఆశిష్ స్టూడియోలో డాక్టర్ ధనుష్య ఉషారాణి నేతృత్వలో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవలకు అవార్డును అందజేసినట్లు అవార్డు గ్రహీత తెలిపారు. విజయవాడలో ఘనంగా సంగీత విభావరి జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉలవలపూడి వెంకటరత్నం, డాక్టర్ ధనాషి, ఉషారాణి, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏపీఎస్పీసీఎల్ సోలార్‌కు కేటాయించిన భూములను పరిశీలించిన జేసీ



**గడివేముల, ఆగస్టు20, ప్రభాతవార్త ;** మండలంలోని గని గ్రామంలో గతంలో సర్వేనం. 748ఏలో 599.60 ఎకరాల భూమి ఏపీఎస్పీసీఎల్ సోలార్ వారికి కేటాయించారు. ఈ భూమిని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కేటాయించిన భూముల మ్యాపులను, వాటి సరిహద్దులను పరిశీలించారు. సోలార్‌కు కేటాయించిన భూమికి సంబంధించిన పలు అంశాలను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## దోమల నిర్మూలనతోనే..వ్యాధుల నియంత్రణ




**కొత్తపల్లె. ఆగష్టు 20, ప్రభాతవార్తః** దోమల నిర్మూలనతోనే వ్యాధులను నియంత్రించవచ్చని వైద్యాధికారులు దీపా నాగవేణి, బబ్బీర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని జానాలగూడెంలో దోమల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరు దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవడం, ఎక్కువ రోజులు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమకాటుకు గురికాకుండా దోమతెరలు వాడాలని సూచించారు. వైద్యులు మహమ్మద్ బేగ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కృతిమ కొరత సృష్టిస్తే చర్యలు

**గోనెగండ్ల, ఆగస్టు 20, ప్రభాతవార్త :**



ఎరువుల దుఖానాల యజమానులు యూరియా కొరతను సృష్టించి రైతులకు అధిక ధరలకు అమ్మకాలు జరిపితే వారిపై చర్యలు తీసుకుంటామని ఏవో హేమలత,డిప్యూటీ తహశీల్దార్ రఘువీర ఎరువుల దుఖానాదారులను హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎరువుల దుఖాలను తనిఖీ చేశారు.రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేకుండా చూడాలని కొందరు ఎరువుల దుఖానాదారులు యూరియాను దాచి కొరత సృష్టిస్తున్నారని అట్లా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఎంఆర్‌పీ ధరలకు అమ్మకాలు జరపాలని వ్యాపారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## యాజమాన్య పద్దతులతోనే అధిక దిగుబడులు సాధ్యం

**గోనెగండ్ల, ఆగస్టు 20, ప్రభాతవార్త :**



పంటలు అధిక వర్షాల కారణంగా ముంపుకు గురైనప్పుడు యాజమాన్య పద్దతుల దా ్వరానే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏవో హేమలత తెలిపారు.బుధవారం గోనెగండ్ల మండలంలోని పంట పొలాలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పంట పొలాలలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఏవో మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పంట పొలాలో నీరు నిలిచిన కారణంగా పంటలు దెబ్బతింటున్నాయని ఆమె అన్నారు. అధిక వర్షాల కారణంగా పంట పొలాలలో నీరు నిలిచినప్పుడు నీటిని తీసివేయడంతో పాటు ఎండగా ఉన్న సమయంలో పొటాషియం నైట్రైట్ 5గ్రాములు,19 గ్రాములు యూరియా ఒక లీటర్ నీటిలో కలుపుకొని వారం రోజులు మార్చి మార్చి పిచికారి చేయాలన్నారు.వేరుకుళ్లు నివారణకు పొలంలో నీరు తీసిన తరువాత 3గ్రాముల కాపర్ అక్సిక్లోరైడ్ 1లీటర్ నీటిలో కలిపి తెగులు సోకిన పాదుల చుట్టు వేరు తడిచేలా పోయాలన్నారు.వర్షంకు ముందు వేరుశనగ పంటను కోయరాదని తుఫాన్ వాతవరణం నేపద్యంలో పంటను కుప్పులుగా వేసి టార్పాలిన్ కప్పి వేసుకోవడం వల్ల నష్ట నివారణ నివారించుకోవచ్చునని తెలిపారు.కాయలు రంగులు మారి తడిచినట్లు అయితే పచ్చికాయలు అమ్ముకొని నివారణ చేసుకోవచ్చునన్నారు.పంట పొలంలో వర్షపు నీరు నిలిచి ఉన్నట్లు అయితే వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు నష్టనివారణ చేసుకోవచ్చునని తెలిపారు.అలాగే మిరప పంట పొలాలలో కూడా అధిక నీరు నిలిచి ఉన్నట్లు అయితే 10గ్రాములు 19,19,19 ఒక లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు.నారుకుళ్లు మొదలు తెగులుకు కార్బన్డిజం ఒక గ్రాము లేదా మ్యాంగోజబ్ 2గ్రాములు లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రాములు ఒక లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలని మిరప రైతులకు సూచి ంచారు.

## ఎల్లార్తి 363వ ఉరుస్-ఎ-షరీఫ్



**హోళగుంద, ఆగస్టు 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలిసిన హజరత్ శే క్షావలి షాషావలి దర్గాలు ఉరుసు మహోత్సవాలు సెప్టెంబర్ 18 19 20 జరుగుతున్నట్లు దర్గా నిర్వాహకులు షాపిర్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 18 వ తేదీన గంధం 19 ఉరుసు 20వ తేదీన జియరత్ తో ఉరుసు ముగుస్తుందని ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డ్ అధికారులు దర్గా నిర్వాహకులు తెలిపారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో భక్తాదులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు.

## మహిళల రక్షణ కోసమే శక్తియాప్

**మహానంది, ఆగష్టు 20, ప్రభాతవార్తః**



మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం శక్తియాప్‌ను రూపొందించిందని నంద్యాల శక్తిటీమ్ కానిస్టేబుల్ ప్రసాద్, రఫీ, వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ స్నేహాలతలు పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గోపవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు ఏఎస్పీ జావలి ఆదేశాల మేరకు మహిళా చట్టం శక్తి యాప్ 100, 110, మాధకద్రవాలు, సైబర్ నేరాలు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సమయంలో మహిళలకు శక్తియాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి మహిళా శక్తియాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి, బాగ చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని బాల్య వివాహాలు అరికట్టడంతో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలిపారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వన్ స్టాఫ్‌సెంటర్ ద్వారా బాధిత మహిళకు న్యాయ సహాయం, వైద్య కౌన్సివంటి సేవలు కల్పించడం, లీగల్ వంటి విభాగాలతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థి ప్రోత్సాహక అభినందన సభ

**వెలుగోడు, ఆగష్టు 20, ప్రభాతవార్త :**

వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం (ఓసా) అధ్వర్యంలో విద్యార్థి ప్రోత్సాహక అభినందన సభ కార్యక్రమాన్ని అగష్టు 22వ తేది శుక్రవారం నిర్వహిస్తున్న ఓసా అధ్యక్షుడు రామలింగా రెడ్డి ఓ ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం ఏమనగా వెలుగోడు మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల పదవ తరగతి టాపర్లను సన్మానించడం. వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ చాటిన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వెలుగోడు మండల విద్యార్థులు ఎంబీబీఎస్, ఐఐటీ, ఎన్ఐటీ, జేఈఈ, బీయుఎంఎస్, మెడిసిన్‌లో పీజీ అర్హత సాధించిన మరియు ఉన్నత పదవులను అలంకరించిన వారికి సన్మాన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, డీఈఓలతో పలువురు జిల్లా అధికారుల చేత అందజేయడం జరుగుతుందన్నారు. కావున వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఓసా ద్వారా కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో ఓసా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, సెక్రటరీ మగ్బూల్ బాషా, కోశాధికారి జే సుల్తాన్‌మోహిద్దీన్, నసురుల్లాఖాన్, నారాయణ, రొడ్డా శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులు, అతావుల్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన వికలాంగుల ఫించన్‌లను పునరుద్ధరించాలి -సిపిఎం

**వెల్దుర్తి, ఆగస్టు 20, ప్రభాతవార్త :**

వెల్దుర్తి మండలంలో దాదాపు 150 మంది వికలాంగుల ఫించన్‌లను తొలగించేందుకు నోటీసులు ఇవ్వడాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నగేష్ ఖండించారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వికలాంగులను డాక్టర్ల పేర్లు చెప్పి సదరం సర్టిఫికెట్లలో తక్కువ పర్సంటేజిలను ఇచ్చారని ఆరోపించారు.జిల్లా వ్యాప్తంగా 5వేలకు పైగా తొలగించారని విమర్శించారు.ఈ విషయంపై తమకు నోటీసులు వచ్చాయని వికలాంగులు వెల్దుర్తి ఎంపిడిఓను కలిస్తే మీరు మరల డాక్టర్ వద్దకు వెళ్లి సదరం సర్టిఫికెట్లు తీసుకువస్తే మీ ఫించన్‌నుపునరుద్ధరిస్తామని చెప్తున్నారన్నారు.కదలలేని స్థితి,మూగ,కుంటి,పూర్తిగా అంగవైకల్యం ఉన్న వారికి సైతం నోటీసులు ఇవ్వడం ఏమిటన్నారు.వికలాంగుల ఫించన్‌లను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ చర్యలతో వికలాంగులు తీవ్ర ఆవేదనలో ఉన్నారన్నారు.వికలాంగులకు అన్యాయం జరిగితే సిపిఎం పార్టీ తరపున ఉద్యమం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు,మల్లి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఏపీవో యం తిమ్మారెడ్డి



**హోళగుంద, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఆగస్టు 15 న కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మంత్రి టీ.జీ.భరత్ జిల్లా కలెక్టర్ రంజిత్ భాష జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదు గఉత్తమ అవార్డు అందుకున్న హోళగుంద ఎ పి ఓ యం తిమ్మారెడ్డి ఉత్తమ అవార్డు అందుకున్నారని ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యాలయంలో "టెక్నికల్ అసిస్టెంట్స్ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ ఫీల్డ్ అసిస్టెంట్స్ కార్యాలయ సిబ్బంది తరపున శాలువా కప్పి పూలమాలతో ఘనంగా ఏ పీ ఓ యం తిమ్మారెడ్డి సత్కరించడం జరిగిందన్నారు. టెక్నికల్ అసిస్టెంట్స్ తిరుమలేష్, చిన్న నాగన్న, మల్లన్న, జానయ్య రామకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ఈరన్న, కంప్యూటర్ ఆపరేటర్స్ ఉమాదేవి, ఎర్రిస్వామి యూసుఫ్ భాష, ఫీల్డ్ అసిస్టెంట్స్ పి.శ్రీరంగ రామలింగప్ప, మంజునాథ, ఉలగప్ప, పరమేష్, అనిల్ సిద్ధప్ప, మల్లికార్జున, నాయక్, హనుమేష్, మల్లికార్జున, సీనియర్ మేట్ గర్జప్ప, వెలుగు కార్యాలయం సిబ్బంది కుమార్, వేణు, పాల్గొన్నారు.

## అంధకారంలో అప్పనపల్లె, పెద్దకంబలూరు, గోనంపల్లె గ్రామాలు..

**రుద్రవరం, ఆగస్టు 20, ప్రభాతవార్త**

మండలంలోని అప్పనపల్లె, గోనంపల్లె, పెద్దకంబలూరు గ్రామాలు విద్యుత్‌లేక అంధకారంలో మగ్గుతున్నాయి. దీంతో ఆయా గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం దోమలు అధికంగా ఉండటంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతం. కారుచీకటిలో ఏమిచేయాలో దిక్కుతోచక ప్రజలు అంధకారంలో బిక్కుబిక్కుమంటున్నారు. పూర్వం ప్రతి ఇంటిలో కిరోసిన్‌లాంతరులు ఉండేవి. కాలం మారడం సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగదని భావించి ప్రజలు ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవడం లేదు. ఈ గ్రామాల్లో నెలలో 15రోజులు విద్యుత్ సరఫరా ఉంటే మరో 15రోజులు కోతలు తప్పడం లేదని ఆయా గ్రామా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పనపల్లె, పెద్దకంబలూరు ఫీడర్లలో ఎప్పుడు లైన్ అంతరాయం ఏర్పడుతున్నది. ఆయా గ్రామాల లైన్‌మెన్లు ఏమి చేస్తునారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతినెల విద్యుత్ బిల్లులు మాత్రం ఇంటింటికి తిరుగుతూ వారి పనులు వారి చేసుకుంటున్నప్పుడు విద్యుత్ సరఫరా సక్రమంగా ఇచ్చేది తెలియదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యకు సంబంధిత విద్యుత్ అధికారులు పరిష్కారం చూపలేరా అని ఆయా గ్రామాలప్రజలు వాపోతున్నారు. విద్యుత్ చార్జీలేమో పోయి పెన్నం మీది నుంచి పొయ్యిలో అన్నట్లుగా పెంచుతూ విద్యుత్ సరఫరా సక్రమంగా ఇవ్వకపోతే ఎలా అని ప్రజలు అంటున్నారు. విద్యుత్ సరఫరా రైతులు పంట కోసినప్పుడు ఆయా గ్రామాల లైన్‌మెన్లు విద్యుత్ కోతలు పెడుతుంటే ప్రజలు ఎందుకు ఇలా విద్యుత్‌కు అంతరాయం నెలకొంటుందని ఆరా తీస్తే విద్యుత్ లైన్‌మెన్లు కొన్ని సార్లు తమ అవసరాల కోసం మరి కొన్ని సార్లు తమకు సంబంధించిన వారి కోసం, ఇలా ఏదో షాకులు చెప్పడం బ్రేక్‌డౌన్, ఎల్ఆర్, ఎల్‌సి అని ఇలా కోతలు విధిస్తుంటే అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై ఉన్నతాధికారుల స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులు



**చాగలమర్రి, ఆగస్టు 20, ప్రభాతవార్త :** చాగలమర్రి పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో 9వతరగతి చదువుతున్న నిరంజన్, హరిహర నరసింహులు జాతీయస్థాయి లకోరి పోటీలకు ఎంపికైనట్లు ప్రదానోపాధ్యాయులు జీవయ్య తెలిపారు. ఆయన బుధవారం ఏర్పాటుచేసిన అభినందనసభలో మాట్లాడుతూ ఇటీవల కడపజిల్లా మైదుకూరు డిపెన్స్ అకాడమీ నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి లకోరి పోటీల్లో బాలుర సీనియర్ విభాగంలో నంద్యాల జట్టుకు ప్రాతినిధ్యం వహించిన బాలుర ఉన్నతపాఠశాలకు చందిన విద్యార్థులు అద్భుత ప్రతిభకనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యారన్నారు. త్వరలో మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. సీనియర్ ఉపాధ్యాయయులు ఐడికె.శాస్త్రి, మహబుబ్‌బాష, నారాయణమూర్తి, శివశంకర్, పిడి.శ్రీనాథరెడ్డి, పిఇటి ఆశాజ్యోతిరెడ్డిలు పాల్గొన్నారు.

## స్వామిత్ర సర్వేను వేగవంతం చేయండి



**చాగలమర్రి, ఆగస్టు 20, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి స్వామిత్ర సర్వేను విజయవంతం చేయాలని డిఎల్‌పిఓ రాంబాబు కోరారు. చాగలమర్రి పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన స్వామిత్ర సర్వేలో భాగంగా ఇంటింటి సర్వే వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సర్వేలో ప్రతి ఇంటి కొలతలతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన వివరాలను పొందుపరచాలని ఆయన సూచించారు. డిప్యూటీ ఎంపిడిఓ తెహరాహుసేన్, ఇఓ తారకేశ్వరి, పాల్గొన్నారు.

## భాగవతా కథలలో ఎఫ్‌ఆర్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**దేవనకొండ, ఆగస్టు20, ప్రభాతవార్త;** ఆలూరు నియోజకవర్గంలో నిర్వహించిన భాగవత కథలు అనే అంశంపై దేవనకొండలోని ఎఫ్‌ఆర్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందినట్లు పాఠశాల హెచ్‌ఎం బి.ఉచ్చీరప్ప, కరస్పాండెంట్ రఘునాథ్ తెలిపారు. బుధవారం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఆలూరులోని శ్రీకృష్ణ దేవాలయంలో నిర్వహించిన శ్రీకృష్ణ లీలు అనే అంశంపై తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు పోటీలో పాల్గొన్నారన్నారు. విద్యార్థులు ఫణీంద్ర ప్రథమ బహుమతి, యోగేంద్ర ద్వితీయ బహుమతి, జగన్ తృతీయ బహుమతులు గెలుపొందారన్నారు. అలాగే భవిష్యత్‌లో విద్యార్థులు ఆధ్యాత్మిక భావన వైపు కూడా తమ ఆలోచనలను పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా పండగల యొక్క ప్రాముఖ్యతను విశిష్టతను తెలుసుకునే ప్రయత్నం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## పాఠశాలకు రూ.10 వేలు విరాళం అందజేత

**గడివేముల, ఆగస్టు20, ప్రభాతవార్త ;** మండలంలోని గడిగరేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.10 వేలు విలువల గల గుర్తింపు కార్డులను శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీశ్రీమామిళ్లపల్లి శ్యామ్‌సుందర్ శర్మ అందించారు. సమావేశంలో హెచ్‌ఎం బి.చంద్రావతి మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు సర్పంచ్ బి.ఎస్.రామ్ మోహన్‌రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు నగిరి శ్రీనివాసులు నగదు బహుమతులు అందించారు. వచ్చే విద్యా సంవత్సరం పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన వారికి మామిళ్లపల్లి శ్యాంసుందర్ శర్మ, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గోగుల నాగేశ్వరావు కూడా నగదు బహుమతిని అందించారు. సర్పంచ్ బి.ఎస్.రామ్మోహన్ ెడ్డి, ఎంపీటీసీ జక్కల సావిత్రి, ఉప సర్పంచ్ గోదా ప్రసాద్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గోగుల నాగేశ్వరరావు, మామిడిపల్లి శ్యాసుందర్‌శర్మ, గ్రామపెద్దలు కంది శ్రీనివాసులు నగిరి శివుడు, గోగుల జంబులయ్య, పూల శ్రీనివాసులు, జి.నాగేశ్వరావు, జె.రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలూరులో పడకేసిన పారిశుద్ధ్యం

**– పిచ్చిమొక్కలు, చెట్లతో నిండిన మురుగుకాల్వలు – సచివాలయ ప్రాంగణం చెత్తాచెదారంతో..**

**నంద్యాల టెక్కె, 20 ఆగస్టు, ప్రభాతవార్త:** నంద్యాల మండలంలో ఎంతో కీలక గ్రామమైన పోలూరు గ్రామం అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది అనడానికి గ్రామంలో పడకేసిన పారిశుద్ధ్యంను చూస్తే తెలుస్తోందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పోలూరు గ్రామంలో మురుగుకాల్వల మీద ప్లాస్టిక్ వ్యర్థాలు, పిచ్చి మొక్కలు, చెట్లు పెరిగిపోవడంతో కాల్వల్లో మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయ ప్రాంగణం, మురుగు కాల్వలు చెత్తాచెదారంతో నిండిపోవడంతో పాటు పిచ్చిమొక్కలు, చెట్లు పెరిగిపోవడంతో ఆ పరిసరాలు ఎక్కడ చూసినా అపరిశుభ్ర వాతావరణం ఉందంటే ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో





తెలుస్తోంది. పంచాయతీ కార్యాలయ ప్రాంగణం, సమీప ప్రాంతంలో అపరిశుభ్రంగా ఉంటే ఇక గ్రామంలో పారిశుద్ధ్యం ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఎంతో కాలం నుండి కాల్వల్లో చెత్తను, చెట్లను తొలగించకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో పాటు దోమలు కుట్టడంతో పెద్దలు, పిల్లలు జ్వరాలతో పాటు ఇతర అనారోగ్యాల బారిన పడుతున్నామని, అలాగే అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సచివాలయం పక్కనే ఉన్న అంగన్వాడీ కేంద్రం ఎదురుగా హానికర చెట్లు ఉండడంతో తమ పిల్లలకు ఇబ్బందిగా ఉందని ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని చిన్నారుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధి కొరకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయి, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం కింద గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సి ఉండగా పోలూరులో మాత్రం ఎక్కడా కనపడడం లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**అందుబాటులో ఉండని సర్పంచ్:** గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌ది కీలక పాత్ర. గ్రామ సర్పంచ్ ఇతర ప్రాంతంలో ఉద్యోగం చేస్తుండడంతో గ్రామానికి వారానికి ఒకసారి వస్తుండడంతో గ్రామంలో ఈదుస్థితి నెలకొందని, ఏవైనా సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లాలంటే అందుబాటులో ఉండకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని చాలా వీధుల్లో రోడ్ల మీద గుంతలు ఏర్పడడంతో వర్షాకాలంలో నీరు నిల్వ ఉంటోంది. గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించకపోవడంతో ఇంచార్జి కార్యదర్శిని నియమించి కాలం వెల్లదీస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.

## బ్రహ్మణ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి మరలాఅన్ని పథకాలను పునరుద్దరించాలి

**కర్నూలు విద్య, ఆగష్టు 20, ప్రభాతవార్తః**



బ్రహ్మణ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి మరలా అన్ని పథకాలను పునరుద్దరించాలని బ్రహ్మణ సాధికార కమిటీ నాయకులు ఎన్ వెంకటరామరాజు కోరారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం మంగళగిరిలో బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితుడైన బుచ్చి రాంప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. వచ్చేనెల 7న నంద్యాలలో నిర్వహించబోవు బ్రహ్మన ఆత్మీయ సమ్మేళనం నూతన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌ను ఆహ్వానించగా సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర కార్యదర్శి నగరడోన సుధీర్, మారుతి సత్యనారాయణ మూర్తి పాల్గొనా న్నరు.

## అడవిపందుల దాడుల్లో మొక్కజొన్న పంట నష్టం

**– ప్రతి సంవత్సరం అడవి పందుల దాడుల్లో రైతులకు తీవ్ర నష్టం – ఫారెస్టు అధికారులు స్పందించి కంచే వేసి మా పంటలను కాపాడాలి – రైతులు**

**పాములపాడు రూరల్, ఆగష్టు 20, ప్రభాతవార్తః**



పాములపాడు మండలం భానుముక్కల, బనకచెర్ల, వేంపెంట ఎర్రగూడురు, చెలిమిల్ల తదితర గ్రామాల్లా అడవి పందుల దాడుల్లో మొక కజొన్న పంట రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తమ పంటను కాపాడాలని ప్రతి సంవత స్రరం ఫారెస్టు అధికారులను కోరుతన్నప ్రటికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. తమ పంట కాపాడుకోవాలంటే రాత్రి పగలు పొలాల వద్ద ఉండి కాపల కాయాల్సి వస ్తుంది. అయినప్పటికి అడవి పందులు మందలు మందలుగా పంట పొలాల్లో పడి తీవ్రంగా పంటలను నాశనం చేస్తున్నాయని రైతన్నలు అవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఫారెస్టు అధికారులు స్పందించి అటవీప్రాంత గ్రామాల పంట పొలాలకు పందులు రాకుండా కంచె వేయాలని రైతన్నలు కోరుతున్నారు.

**ప్రతిసంవత స్రరం అడవిపందుల దాడుల్లో తీవ్రంగా నష్టపోతున్నాం – రైతుగడ్డం శేషన్న:** భానుముక్కల గ్రామంలో ప్రతి సంవత స్రరం మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో అడవి పందులు పంట పొలాలను నాశనం చేస్తున్నాయని దాదాపుగా ప్రతి రైతుకు అడవి పందుల దాడి తప్పడం లేదని అడవి సమీపంలో ఉన్న రైతులకు పంట నష్టం తీవ్రంగా ఉంటుందన్నారు. ప్రతి రైతుకు 50 సెంట్ల నుంచి ఎకరా వరకు మా గ్రామంలోనష్టం వాటిల్లుతుందని అంతే కాక పంటను రక్షించుకోవాలంటే రాత్రిపూట కావలికి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని అధికారులు స్పందించి కంచె వేసి మా పంటలను కాపాడాలి.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం

**– ఎంపీడీఓ వరలక్ష్మీ**

**హోలహర్వి, ఆగస్టు20, ప్రభాతవార్త;**



ప్రతిఒక్కరూ విద్యావంతులు అయినప్పుడే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ఎంపీడీఓ వరలక్ష్మీ అన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వలంటీర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉల్లాస్ ఆంధ్ర కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. చదువురాని మహిళలకు చదువు చెప్పడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరూ విద్యావంతులు అయినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ నాగరాజు, సర్పంచ్ మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ ఉమాకాంత్‌స్వామి, ఎంఈఓ ఈరన్న, వెలుగు ఏపీఎం నాగార్జున పాల్గొన్నారు.

## మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేయాలి

**కర్నూల్ హాస్పిటల్, ఆగష్టు 20, ప్రభాతవార్త :**



ప్రపంచ దోమల దినోత్సవం సందర్భముగా కర్నూలు పట్టణం ముజఫర్ నగర్ మున్సిపల్ హై స్కూల్ నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డా.పి.శాంతికళ ఆద్వర్య ములో అవగాహన సమావేశం నిర్వహించడం జరిగినది. వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగష్టు 20 వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవం జరుపుకొంటున్నామని అందులోభాగంగా ఈ సంవత్సరం మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియాపై పోరాటాన్ని వేగ వంతం చేయండి " అను నినాదంతో నివారణ మరియు నియంత్రణ చర్యలు చేపడుతున్నామని వారు తెలిపారు. పూర్వం చెడు గాలి వలన మలేరియా జ్వరం వస్తుందని భావించేవారని, 1897 ఆగష్టు 20 వ తేది "సర్ రోనాల్డ్ రాస్" మలేరియా వ్యాది ఆడ అనాఫిలిస్ దోమలు కుట్టడం వలన వ్యాప్తి చెందుతుందని కనుగొన్నాడని తెలిపారు. వారి జ్ఞాపకార్థం ప్రపంచ దోమల దినోత్సవం ను జరుపుకొంటునట్లు వారు తెలిపారు. డిపిఎం ఓ డాక్టర్ ఉమా మాట్లాడుతూ దోమలు పుట్టకుండా చూద్దాం దోమలు కుట్టకుండా చేద్దాం అని ప్రజలకు అవగాహన కల్పించి దోమలవలన కలిగే మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, భోదకాలు మరియు మెదడు వాపు వ్యాది నివారించవచ్చునని పిలుపునిచ్చారు. ముజఫర్ నగర్ లో వేపాకు పోగ దోమలకు సెగ, చిన్న దోమ పెను ప్రమాదం, దోమ పుట్ట రాదు – దోమ కుట్ట రాదు అను నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగినది. బయాలజిస్ట్ వెంకటేశ్వర్లు, డి ఈ ఎం ఓ శ్రీనివాసులు శెట్టి, డిప్యూటీ డెమో చంద్రసేఖర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, డిపై హెచ్ ఇ ఓ పద్మావతి హెచ్ఎం ప్రసాద్, ప్రాజెక్ట నిస్ట్ ఖలీల్, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగుల ఫించన్లను పునద్దరించండి

**క్రిష్ణగిరి, ఆగస్టు20, ప్రభాతవార్త :**



వివిధ రకాల కారణాలు చూపి రద్దయిన వికలాంగుల ఫించన్లను పునద్దరించాలని మండల ంలోని వికలాంగులు బుధవారం రోజు మండల యం.పి.డి.ఓ కార్యలయం ఎదుట ధర్నా నిర్వ హించారు. ప్రగతి మండల వికలాంగుల సమైక్య అధ్వర్యంలో ప్రభుత్వం రీవెరిఫికేషన్‌చేసినటువంటి సర్టి ఫికెట్‌ల్లో 250 ఫించన్ల తొలగించటం జరిగింది.వారి ఆదార్‌కార్డులను సర్టిఫికెట్లను చూపించి నోటీలను చూపించి యం.పి.డి.ఓ మెహన్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. తమకు న్యాయం చేయాలని వారు విన్నవించారు. ప్రగతి మండల సమైక్య అధ ్యక్షులు కురువ రాజేంద్ర, సెక్రటరి రేసమ్మ, సభ్యులు హంపయ్య, రంగడు, మద్దయ్య, రాజయ్య, మహేశ్వరి పాల్గోన్నారు.

## పాత సబ్ రిజిష్టర్ కార్యాలయం అద్దె స్వాహా

**పత్తికొండ, ఆగష్టు 20, ప్రభాతవార్త :**



పట్టణంలోని పాత సబ్ రిజిష్టర్ కార్యాలయాన్ని రిజిష్టర్ అధికారి సిఎస్‌సి సెంటర్‌కు అద్దెకు ఇచ్చి వాటిని స్వాహా చేస్తున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి.నిభంధనలకు విరుద్దంగా అద్దెకు ఇచ్చారని, రిజిష్టర్ అధికారి లావాదేవీలన్ని పాత భవనం నుండే జరుగుతున్నాయని, ఈసీలు దరఖాస్తుల చేసుకున్న వారికి ఆసెంటర్‌కు పంపుతున్నారని అక్కడికే పోవాలని లేకుంటే మీకు రోజులు గడిచిన పనులు కావని బెదిరిస్తూన్నారే ఆరోపణపలు వినిపిస్తున్నాయి. ఇప్పటికై జిల్లా ఉన్నతాధికారులు స్పంధించి సబ్ రిజిష్టర్ కార్యాలయంలో జరుగుతున్న భాగోతాలపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వికలాంగులకంట కన్నీళ్లు కూడా ఈ ప్రభుత్వానికి కనిపించకపోతే ఈ పాలనఎవరికోసం?


**: వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నకల్ సురేందర్ రెడ్డి**



**హోళగుంద, ఆగస్టు 20, ప్రభాతవార్త :** వికలాంగుల కంట కన్నీళ్లు కూడా ఈ ప్రభుత్వానికి కనిపించకపోతే ఈ పాలనఎవరికోసం?అని వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నకల్ సురేందర్రెడ్డిఅన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టుకతోనే వికలాంగులుగా ఉన్న ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని అర్హతలు ఉన్నా.. జీవనాధారం ఒక్కటే వికలాంగుల పింఛన్ అయినా.. ఇల్లు గడవడం భారంగా భావించి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అన్ని అర్హతలు ఉన్నవారిని కూడా తొలగించడం, ప్రభుత్వానికి ఆర్థిక భారంగా భావించి ఏదో ఒక కుంటి సాకులతో అనర్హతలుగా చూపించి తొలగించడం కంటే ఎన్నికల ముందు వాగ్దానాలు ఇచ్చే ముందే ఆలోచన చేయాల్సినటువంటి తెలుగుదేశం పార్టీ కేవలం అధికారకాంక్షతో ఓట్లను కొల్లగొట్టడం కోసం హామీలు ఇచ్చి ఈరోజు తుంగలో తొక్కడం ప్రజల ఆగ్రహానికి గురికావలసి వస్తుందన్నారు. మాకు న్యాయం చేయాలి – మా పింఛన్‌లు వెంటనే తిరిగి ఇవ్వాలి" అంటూ నినాదాలు చేస్తూ రోడ్లెక్కుతున్నారు కాళ్లు లేవు.. కళ్లు లేవు.. చేతులూ పనిచేయవు.. జీవనాధారం పింఛన్ మాత్రమే.. అది కూడా తీసేశారు." మా కష్టాలు చూసే ప్రభుత్వం ఎక్కడుంది?" పాలన అంటే బలహీనుల్ని రక్షించడమే కానీ, పింఛన్ కట్ చేయడం కాదు." వికలాంగులు కంట కనీళ్లు కారుస్తూనారు టిడిపి నాయకులు మాత్రం – ఇది సుపరిపాలన!" అని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇది పాలన కాదు.. నిరాధారులపై దౌర్జన్యం, అర్హులపై అన్యాయం, బలహీనులపై కూటమి కక్ష. పుట్టుకతోనే వికలాంగులు అయ్యినా, అర్హత లేదని చెప్పి పింఛన్ నిలిపివేయడమేనా సుపరిపాల? ప్రజల కష్టాలు రోడ్డుమీద ఉన్నా.. చంద్రబాబు పాలన ఎందుకు కేవలం కుర్చీమీద కనిపిస్తోంది? పింఛన్ లేక జీవనాధారం కోల్పోయిన వికలాంగుల పక్షాన ప్రజలంతా నిలబడి న్యాయం కోసం ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.

## మండల సర్వసభ్య సమావేశం

**ఎమ్మిగనూరు రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త :**



ఎమ్మిగనూరు పట్టణం లో మండల భవనము నందు మండల సర్వసభ్య సమావేశం నకు ఎంపీడీఓ బంగారమ్మ, మండల అధ్యక్షులు గొల్ల కేశన్న పాలొగొని అధికారులను వివిధ సమస్యలు గురించి అడిగిగారు. బుధవారం ఈ సందర్బంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ మండలములోని వివిధ అధికారులు తో మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. కాబ్బటి విద్యాశాఖ అధికారి, వ్యవసాయ అధికారి, గ్రామీణ ఉపాధి హోమి అధికారులు మాట్లాడుతూ ఈ సమావేశం లో సర్పంచ్, ఎంపీటీసీలు పాలొగొని అధికారులు ను పంట పొలాల్లో వచ్చు చీడ పురుగులు, దోమ పోటు, యూరియా కొరత, అన్నదాత సుఖీభవ నిదలు, పీఎం కిసాన్ నిదలు, క్రాప్ ఇన్సూరెన్స్, మొదలగునవి, రైతులుకు ఇబ్బది లేకుండా చూడాలని అలాగే రైతులు కు గ్రామీణ ఉపాధి హామీ పధకం ద్వారా జాబ్ కార్డు ఉండి ఐదు ఎకరాలు లోపు ఉంటే వివిధ రకాల మొక్కలు ప్రభుత్వం ఇస్తున్నారు రైతులు పెంచుకుంటే ప్రభుత్వమే ఖర్చు భరిస్తున్నది అని తెలియజేశారు.అలాగే విద్యా శాఖలో స్కూల్ లకు ప్రహరీ గోడ నిర్మించడానికి పది లక్షలలు లోపు నిధులు ఉన్నాయని కావలసిన వారు ఉపయోగించు కోవాలని అలాగే గ్రామాలలో ఎక్కువ విద్యుత్ సమస్య లు మొదలు లగు సమస్య ల మీద అధికారులను సర్పంచులు, ఎంపీటీసీ లు అడిగి తెలుసుకున్నారు. వైస్ ఎంపీపీ పోలయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, మొదలగు వారు పాలొగొన్నారు.

## నీట మునిగిన పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**నందికొట్కూరు, ఆగష్టు 20,ప్రభాతవార్త:**



మండలంలోని శాతనకోట,అల్లూరు గ్రామాలలో ఇటీవలే కురిసిన భారీ వర్షానికి మునిగిన పంటలను బుధవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు ఈ.వెంకటరమణ, కె.అరుణ్‌కుమార్, టి.రాఘవేంద్ర బృందం, ఏడిఏ గిరీష్ పరిశీలించారు. ఈ సంధర్బంగా వారు రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు. మొక్కజొన్న పంట 50 నుండి 60 రోజు దశలో ఉంది ఎట్టి పరిస్థితుల్లోను నిలువైన నీటిని 48 గంటల్లో తీసివేయాలి, అనంతరం 1శాతం 19:19:19 పోటాషియం నైట్రేట్‌ను (ఎకరాకు 2 కి.లో..చొప్పున 200 లీటర్ల నీటిలో కలిప) పంటపై పిచికారి చేసుకోవాలని, మొక్కజొన్న జాతీయ దశలో నీటి ముంపునకు గురైనప్పుడు అధిక తేమ కారణంగా కాండంకులు మరియు వేరుకుళ్ళు తెగుళ్ళ భారి నుండి నాపాడుటకు కార్బన్డజం 2నుంచి 3గ్రాములు లేదా మెలాగ్జిల్35శాతం మందును రెండు గ్రాములు లీటరు నీటికి చొప్పున కలిపి మొక్కలపై పిచికారి చేసుకోవాలని వారు తెలిపారు. మండల ఏవో పి.షేక్షావలి, రైతులు పాల్గొన్నారు.

## నిర్థిష్ట వేగం..సురక్షితంగా గమ్యం..



**వెలుగోడు, ఆగష్టు 20, ప్రభాతవార్త :** వాహనాలు నడిపే వారు నిర్థిష్ట వేగంలో నడిపి సురక్షితంగా గమ్య చేరుతారనిఎస్సై సురేష్ అన్నారు.బుధవారం స్థానిక తెలుగుగంగ జలాశయం సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈసందర్బంగా వాహనాలకు సంబందించిన రికార్డులేని, డ్రైవింగ్ లైసెన్స్ లేని పలు వాహనాలపై కేసులు నమోదు చేసి జరిమానా విధించారు. అయన మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, రహదారి సూత్రాలను పాటించాలన్నారు. వాహనాదారులు వాహనాలకు సంబందించిన రిజిస్ట్రేషన్ నెంబరు ప్లేట్లు వాహనానికి ముందు భాగం, వెనుక భాగం తప్పకుండా ఉండేలా చూసుకోవాలన్నారు.

## వెల్ఫేర్ అసిస్టెంట్‌ల సీనియార్టీ జాబితాను సిద్దం చేయాలి



**తుగ్గలి, ఆగష్టు 20, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలోని గ్రామ సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ల సీనియార్టీ జాబితాను సిద్ధం చేయాలని జిల్లా వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు పులిశేఖర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన సోషల్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్ రాధికను కలిసి సీనియార్టీ జాబితాను సిద్దం చేసి తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు. దీనిపై ఆమె స్పంధిస్తూ వెల్ఫేర్ అసిస్టెంట్లు అందరు అంకిత భావంతో చేస్తు ప్రభుత్వానికిమరియు డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తేవాలన్నారు. ఉపాధ్యాక్షుడు హనుమేష్, వెల్ఫేర్ అసిస్టెంట్లు సౌమ్య, లక్ష్మణస్వామి, గోపాల్, హరీష్‌రెడ్డి, రవీంద్రకుమార్, ఉపేంద్ర రమేష్ పాల్గొన్నారు.

## రైతులు పంట నమోదు చేసుకోవాలి

**మహానంది, ఆగష్టు 20, ప్రభాతవార్తః**



రైతులు తాము వేసిన పంటను వెంటనే నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మహానంది మండలం గోపవరం గ్రామంలో పొలం పిలుసో ్తంది కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియా వాడుట ద్వారా పంటకు 80 శాతం నత్రజని అందు తుందని దీనిని పంటపై నేరుగా పిచికారి చేస్తాం కాబట్టి పంట యొక్క అన్నిభాగాలకు ఇది సులువుగా చేరుతుందన్నారు. పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని నేల ఆరోగ్యం కాపాడుకోవచ్చని ఖర్చుకూడ తగ్గుతుందని తెలిపారు. రైతులు విక్షణారహితంగా యూరియ ఎరువులు వాడుతున్నారు. అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ ఉన్న రైతులు వెంటనే సంబంధించిన రైతు సేవా కేంద్రంలో గ్రీవెన్స్‌ పోర్టల్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏసిఐ మ్యాపింగ్ చేసుకొని రైతులు వెంటనే బ్యాంకుకు వెళ్లి చేయిం చుకుంటే వారికి కూడ అన్నదాత సుఖీభవ నగదు తమ ఖాతాలో జమ అవుతుందన్నారు. కౌలుకు తీసుకున్న రైతుల వెంట కౌలుకార్డు తీసుకోవాలన్నారు. ఏఈ వెంకటేశ్వర్లు, విహెచ్ఏ రాజేశ్వరీ, రైతులు పాల్గొన్నారు.

## గోవులను ఇళ్ల వద్ద కట్టేసుకోకుంటే గోశాలకు తరలిస్తాం

**కోవెలకుంట్ల,ఆగష్టు 20,ప్రభాతవార్త :**

పట్టణంలో ప్రమాదాలకు , ట్రాపిక్ సమస్యకు మూలకారణము అవుతున్న గోవులను వాటిని యజమానులు ఇళ్లల్లో కట్టివేసుకోక పోతే వాటిని గోశాలకు తరలిస్తామని ఈఓ ప్రకాశ్‌నాయుడు చెప్పారు.బుధవారము అయన విలేకర్లతో మాట్లాడుతూ కోవెలకుంట్ల పట్టణంలో విపరీతంగా గోవులు ఉన్నాయని అవి రోడ్లమీద ఎక్కడ పడితే అక్కడ పండుకోవడముతో ట్రాపిక్ సమస్యతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలో వాటి యజమానులకు సూచనలు ఇచ్చామని వారు ఖాతరు చేయడము లేదన్నారు. ఈనెల 22వ తేది లోపలు మీ గోవులు రోడ్డు మీద కనిపిస్తే గోశాలకు తరలించడము జరుగుతుందని చెప్పారు.

## నెహ్రూనగర్‌లో పొలం పిలుస్తోంది

**పగిడ్యాల, ఆగస్టు 20, ప్రభాతవార్త :**



పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ అధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి డి.మురళీధర్ రైతులకు పంటలకు ఆశిస్తున్న చీడపీడలపై అవగహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి డి.మురళీధర్ మాట్లాడుతూ అన్నధాత సుఖీభవ పథకానికి సంబంధించి ఏరైతుకైన అర్హత ఉండికూడా లబ్ధిపొందనట్లైతే వెంకటనే తప్పనిసరిగా సంబంధిత విఎఏ దగ్గరకు వెళ్లి గ్రీవెన్స చేసుకోవాలన్నారు. అలా చేసుకొనుటకు 20వతేదీ చివరితేది అని రైతులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి డి.మురళీధర్, వ్యవసాయ విస్తరణఅధికారులు బి.రమేష్, ఎం.రాము, విలేజ్ అసిస్టెంట్‌లు కె.పుష్పలత, రైతులు పాల్గొన్నారు.

## వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..



**ఆస్పరి,ఆగష్టు 20,ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న పంటలు ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయారని ప్రతి రైతుకు ఎకరాకి రూ.30 వేలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్‌దేశాయ్, జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని వలగొండ గ్రామంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటలను వారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతు మండలంలో కొన్ని గ్రామాలలో పత్తి,టమోటా, ఉల్లి, మిరప పంటలు నష్టపోవడం జరిగిందన్నారు ప్రభుత్వ స్పందించి వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని వారు కోరారు. సిపిఎం పార్టీ నాయకులు బాలకృష్ణ, పురుషోత్తం, నాగరాజు, భాస్కర్, వెంకటేష్, భీమేష్, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలం కర్నూలు జిల్లాలోనే కొనసాగుతుంది

**వెల్దుర్తి, ఆగస్టు20, ప్రభాతవార్త :**



వెల్దుర్తి మండలం కర్నూలు జిల్లాలోనే కొనసాగుతుందని జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో బుధవారం ఆయన మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,మండల తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయంపై మండల ప్రజలు ఆందోళన చెందనవసరం లేదన్నారు.ప్రజలంతా అపోహాలు వీడాలన్నారు. ఈనెల29న జిల్లా ఇంచార్జ్ మంత్రులు కర్నూలుకు వస్తున్నారని ఆ లోపు వెల్దుర్తి మండలంలోని సర్పంచ్‌లు, గ్రామపెద్దలు, పార్టీలకు అతీతంగా తీర్మానాలు సిద్ధం చేసి ఉంచుకోవాలన్నారు. ముందుగా గురువారం వెల్దుర్తి పాతబస్టాండ్ నుంచి అఖిలపక్షం నాయకులు, ప్రజాసంఘాలు, తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంపిడిఓ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. ఎంపిడిఓ,తహశీల్దార్‌లకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఇందుకు అన్ని పార్టీలను ఆహ్వానిస్తున్నామన్నారు.అందరు హాజరై ఈ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాం గౌడ్, వెల్దుర్తి సొసైటీ అధ్యక్షులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు అమర్‌నాథ్‌గౌడ్, మద్దిలేటి, నాయకులు రామక్రిష్ణఆచారి, మహీధర్‌రెడ్డి, పుల్లగుమ్మి వెంకటేశ్వరరెడ్డి, మోహన్‌రెడ్డి, కోదండపాణి, సుధాకర్‌గౌడ్, బజారు, రామాంజనేయులు, రాముడు, ముల్లాబషీర్, మల్లికార్జున పాల్గొన్నారు.

## డ్రైనేజి కాలువలను నిర్మించండి

**– ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య**

**వెల్దుర్తి, ఆగస్టు20, ప్రభాతవార్త :**



వెల్దుర్తి పట్టణంలోని 15వ వార్డు టీచర్స్ కాలనీలోని ఒక వీధిలో రోడ్డుకు ఇరువైపులా కాల్వలు ఏర్పాటుచేసి వాటిని మెయిన్ కాలువకు కలపకుండా రోడ్డుపై వదలడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాయకంటి గిడ్డయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులతో కలిసి బుధవారం పాత్రికేయులతో మాట్లాడారు.ఇలా మురికినీరు రోడ్డుపై వదలడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ ఇఓ సార్‌కు విన్నవించామన్నారు.ఇటీవల వేసిన కాల్వలకు అనుసంధానంగా కాలువలను ఇప్పటివరకు నిర్మించలేదన్నారు.ఇదే దారిలో చిన్నారులు, సచివాలయం ఉద్యోగులు,రైతుసేవాకేంద్రం అధికారులు, విలేజ్ హెల్త్‌క్లీనిక్ వారు ఈ మురికినీటిలోనే నడవాల్సిన దుస్థితి ఉందన్నారు.దీంతో దోమలు ప్రబలి ప్రజలు రోగాలపాలు అవుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని సమస్యను పరిష్కరించాలని ఆయనతో పాటు కాలనీవాసులు కోరుతున్నారు.

## చెంచు గిరిజనుల అభివృద్ధికి అటవీశాఖ ఆటంకాలు కల్పిస్తే చర్యలు తప్పవు ..

**: రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యరాణి : అటవీశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం : అడవిలో నివశించే చెంచుల జీవన శైలిపై ప్రత్యేక దృష్టి సారిస్తాం**

**ఆత్మకూరు, ఆగస్టు20, ప్రభాతవార్త :**



శ్రీశైలం నియోజకవర్గంలో అడవి ప్రాంతంలో నివశించే చెంచు గిరిజనుల అభివృద్ధికి అటవీశాఖ అధికారులు ఆటంకాలు కల్పిస్తే ఆశాఖ అధికారులపై చర్యలు తీసుకోక తప్పదని రాష్ట్ర గిరిజన శిశుసంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంద్యరాణి, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియాలు తెలిపారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలో నన్నారి కేంద్రం ప్రారంభోత్సవ కార ్యక్రమం ముగిసిన తర్వాత గిరిజన సంఘాల నాయకులు తమ గూడెలలో ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకోని రావడం జరిగింది. వెంటనే ఆ సమస్యలను పరిష్కరించే విదంగా ప్రభుత్వ దృష్టికి తీసుకోని వెళ్తామని చెంచు గిరిజనులకు మంత్రి భరోసా కల్పించారు. పెద్దపులి పేరుతో గిరిజనుల అభివృద్ధికి ఆటంకాలు కల్పిస్తూ వారిని ఇబ్బందికి గురి చేస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదన్నారు. అటవీలో నివశించె గిరిజనులను ఎవరు ఏమి అనకూడదని సూచించారు. చెంచు గిరిజనుల అభివృద్ధి వారి జీవనశైలి విదానంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయాలు నిధులు కేటాయిస్తున్నప్పటికి నంద్యాల జిల్లాలో చెంచు గిరిజనులు అత్యధికంగా ఉన్నారని గుర్తు చేశారు. గిరిజనులకు కావాల్సిన అభివృద్ధి, మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ వెంకటకృష్ణప్రసాద్, డిఎస్పీ రామాంజి నాయక్, ఆత్మకూరు ఆర్‌డిఓ నాగజ్యోతి, తహశీల్దార్ రత్నరాధిక, మండల ఎంపిడిఓ ఉమ్మర్‌బాష, ఐటిడిఏ అధికారి కేజి.నాయక్, టిడిపి పట్టణ అధ్యక్షులు జెట్టి.వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, సీనియర్ నాయకులు శివప్రసాద్‌రెడ్డి, ఎస్టీ నాయకులు ఆర్.రవీంద్రనాయక్, కొండలరావు, మండల అధ్యక్షుడు ఆర్.రవీంద్రబాబు, ఆత్మకూరు అర్బన్ సిఐ రాము, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, ఎస్ఐ వెంకటనారాయణరెడ్డి, డీలరుల అసోసియేషన్ మండల అధ్యక్షులు శివప్రసాద్‌రావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు చెంచు గిరిజనులు పాల్గోన్నారు.

## పింఛన్‌ధారులు రీ వెరిఫికేషనన్ చేయించుకోవాలి

**– మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి**

**మంత్రాలయం, ఆగస్టు20, ప్రభాతవార్త ;**



ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్ కోసం రీ వెరిఫికేషన్ చేస్తుందని, ఈ అవకాశాన్ని పింఛన్‌దారులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి సూచించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్ అప్పీల్ ప్రక్రియకు అనర్హులుగా నోటీసు అందుకున్న వారు తాము అర్హులమని భావించినట్లయతే తమ సంబంధిత ఎంపీడీఓను సంప్రదించి అర్జీని సమర్పించవచ్చన్నారు. అధికారులు మీ అర్జీని పెన్షన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి తదుపరి చర్యలు తీసుకుంటారన్నారు. షెడ్యూల్ ప్రకారం మిమ్మల్ని ఆసుపత్రికి హాజరుకావాలని కోరుతూ మరో నోటీసు జారీ చేయబడుతుందన్నారు. ఎక్కడ ఎప్పుడు అనే వివరాలను నోటీసు ద్వారా మీకు తెలియజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు సమీప గ్రామ, వార్డు సచివాలయ అధికారులను సంప్రదించాలన్నారు. కొంతమంది ప్రభుత్వంపైన వ్యతిరేకత ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధులు పని గట్టుకుని పెన్షన్ పోతుందని తప్పుడుప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలు వాస్తవాలను గ్రహించాలన్నారు. పెన్షన్ దారులు రీ వెరిఫికేషన్ అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పేరు చిన్నకొత్తిలి..సమస్యలు పెద్దవి

**- డ్రైనేజీలు లేక..రోడ్లపైనే వర్షపు నీరు**
**- విద్యుత్ స్థంబాలున్నా వీధిలైట్లు సున్నా..**



**నందవరం, ఆగస్టు 20, ప్రభాతవార్తః** గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాయి. గ్రామాభివృద్ధిని చేపట్టాలని గ్రామస్థాయిలో గ్రామ కార్యదర్శిని గ్రామాల అభివృద్ధికి గ్రామ విస్తరణాధికారిని నియమించింది ప్రభుత్వం. మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి ఏమాత్రం కనిపించడం లేదు. ఉదాహణకు మండల పరిధిలోని పేరు ప్రాంతం చిన్నకొత్తిలి గ్రామంలో సమస్యలు మాత్రం పెద్దవి అన్నచందంగా ఉంది. ఆగ్రామం. ఆగ్రామంలో రోడ్డుపై తిరగాలంటే చిన్న పిల్లలు, పెద్దలు, వృద్దుల వరకు చాల ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజిలు ఉన్నా వాటిని ఏమాత్రం వెలికితేకపోవడం గడ్డితో ముంచెత్తారు. వర్షాలు వచ్చాయంటే చాల డ్రైనేజీలు లేక రోడ్లపై నీరు ఉండడంతో ప్రజలు బయట తిరగాలంటే వర్ణాతీతంగా మారిందని ఆ గ్రామ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్టుగా ఉంది. నదితీర ప్రాంతంలో ఉన్న చిన్నకొత్తిలి గ్రామం ఒకటి. చుట్టు వరినాట్లతో పంటలు పండిస్తున్నారు. ఈ నీటి ప్రభావం వల్ల గ్రామంలో పాములు చాల ఎక్కువగా ఉంటున్నాయి. రాత్రి సమయంలో గ్రామ ప్రజలు తిరగాలంటే విద్యుత్ స్థంబాలు ఉన్నాయి. విద్యుత్ స్థంబానికి మాత్రం వీధి లైట్లు సున్నా అన్నట్లుగా ఆ గ్రామం అంధకారంలో ఉందని గ్రామంలో నివసిస్తున్న బోయ లక్ష్మీ, కరువ లక్ష్మీ వాపోయారు. గ్రామాల అభివృద్ధి చేపట్టాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహారిస్తున్నారని ఆగ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామస్థాయి మండల స్థాయి అధికారులు గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తీర్చిచాలని ప్రజలు కోరుతున్నారు.

**గ్రామీణ విస్తరణాధికారి వివరణః** చిన్నకొత్తి గ్రామంలో డ్రైనేజీలు లేక రోడ్లపైనే నీరు నిల్వ ఉన్నాయని విద్యుత్ స్థంబాలు ఉన్నా వీధి లైట్లు లేవని వార్త ప్రతినిధి గ్రామీణ విస్తరణాధికారి సందీప్‌ను వివరణ కోరగా వర్షాకాలం కారణంగా రోడ్లపై నీరు ఉన్నాయి. డ్రైనేజీలు కూడ త్వరగా వెలికితీస్తామని, వీధి లైట్లు కూడ వెలిగేవిధంగా చేస్తామని ఆయన తెలిపారు.

# కోటి రూపాయల గిరిజన ఉత్పత్తుల భవనానికి భూమిపూజ



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు 20, ప్రభాతవార్త :** గిరిజన బహుళ ప్రయేజన మార్కెటింగ్ కేంద్రం శ్రీశైలంలో నిర్మించేందుకు బుదవారం నాడు మహిళ, శిశు సంక్షేమ శాఖలు మరియు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి, శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, నందికోట్కురు ఏమ్మెల్యే గిత్తా జయసూర్యతలులు భూమి పూజ, శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ భవన నిర్మాణం కోటిరూపాయాల నిధులతో చేయనున్నారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన బహుళ ప్రయోజన మార్కెటింగ్ కేంద్రం గిరిజన సమాజానికి ఒక పెద్ద వరమవుతుందని వ్యాక్యనించారు. ఈ కేంద్రం పూర్తవుతే శ్రీశైలం మరియు పరిసర ప్రాంతాల గిరిజన సమాజానికి సామాజీక-ఆర్ధిక అభివృద్దిలో కోత్త దశ లబిస్తుందన్నారు. అదే విధంగా గిరిజనులు ఉత్పత్తి చేసే వ్యవసాయ పంటలు, వనరులు, వనజన్య ఉత్పత్తులు, హస్తకళలు మరియు చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తులను నేరుగా మార్కెటింగ్‌కు చేరవేసే వేధికగా ఇది పనిచేస్తుందని చెప్పారు. స్థానికంగా ఉఫాది అవకాశాలు పెరగడంతో పాటు, గిరిజన యువతకు వ్యాపార అవకాశాలు కూడా లబిస్తాయని పేర్కన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కేంద్రాలు మరిన్ని ప్రాంతాల్లో స్థాపించి, గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే మా ప్రభుత్వ లక్ష్యం అని పునుర్ధుఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ డైరక్టర్ సదా బార్గవి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, శ్రీశైలం ఐటిడిఏ పిఓ వెంకట శివప్రసాద్‌లు తదితరులు పాల్గోన్నారు.

# ఉరుకుంద ఈరన్నస్వామి వారి సన్నిధిలో.. మాజీ రాజ్యసభ సభ్యులు

**- కుటుంబ సమేతంగా దర్శించుకున్న టీజీ వెంకటేష్**



**కౌతాళం, ఆగస్టు20, ప్రభావార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామివారిని బుధవారం మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త టి.జి. వెంకటేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ, ఆర్యవైశ్యులందరూ ఘన స్వాగం పలికారు. ఆలయంలో స్వామివారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దర్శనం అనంరం టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఉరుకుంద ఈరన్నస్వామివారు మా ఇంటి దేవుడిగా కొలుస్తున్నామన్నారు. ఇక్కడ ఎలాంటి తప్పు చేయకూడదని, భక్తితో స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుస్తాడని చెప్పారు. ఆలయ అభివృద్ధికి తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పార్టీ పెద్దలతో మాట్లాడి నిధులు కూడా విడుదల చేయిస్తామన్నారు. ఈయన వెంట ఆర్యవైశ్య మండల అధ్యక్షులు రాఘవేంద్రశెట్టి, బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్..

**: కర్నూలును సందర్శించిన న్యాయమూర్తి**



**కర్నూలు ఆగష్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గారు ఈ రోజు అనగా 20082025 న కర్నూలు నందు గల అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడ ఉన్న ఇద్దరు పిల్లలను అడిగి వారికి న్యాయ వాది లేకుంటే ఉచిత న్యాయ వాదిని నియమిస్తామని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చట్టంతో వివేదించబడిన బాలలకు సంబందించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయమును గురించి తెలియజేశారు. పిల్లలు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ హుస్సేన్ బాష ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్, 13న అన్ని కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్..



**కర్నూలు ఆగష్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా స్థాయిలో స్థానిక జిల్లా కోర్టు లోని న్యాయ సేవ సదన్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు మరియు బ్యాంక్, భూసేకరణ ఇతర సంబంధిత అధికారుల తో జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో కోర్టులలో పెండింగ్ ఉన్న రాజీ కాదగిన కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు మరియు మోటార్ ఆక్సిడెంట్, సివిల్ కేసులను, భూ సేకరణ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ను సెప్టెంబర్ 13 వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఎక్కువ కేసులు పరిష్కరించేల ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని కోరారు. కోర్టు మానిటరింగ్ పోలీసు లను కోర్టులలో ఉన్న కేసులను మానిటరింగ్ చేసుకొని ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కర్నూలు మరియు నంద్యాల జిల్లా పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



# నగర సమగ్ర ప్రగతే లక్ష్యం ..!

**: నగరపాలక సంస్థ మేయర్ బి.వై. రామయ్య..**
**: రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు స్థాయి సంఘం పచ్చజెండా**



**కర్నూలు, ఆగస్టు 20, ప్రభాతవార్త :** బుధవారం నగర సమగ్ర ప్రగతే లక్ష్యంగా అభివృద్ధి పనులకు నిధులు ఖర్చు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ మేయర్ బి.వై. రామయ్య అన్నారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. మొత్తం 12 తీర్మానాలు, రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ పి.విశ్వనాథ్, సభ్యులు మునెమ్మ, షేక్ అహ్మద్, నారాయణ రెడ్డి, సాంబశివరావు, వై.వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేలు, అకౌంట్స్ ఆఫీసర్ చుండి, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్ మంజూరు బాష, సినియర్ అసిస్టెంట్ జిఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. ఆమోదించిన తీర్మానాలు:1. నగరంలో చెత్తాను సేకరించి గార్గేయపురం డంప్‌యార్డుకు తరలింపునకు మూడు నెలల పాటు 10 అద్దె ట్రాక్టర్లను తీసుకొనుటకు రూ.41.86 లక్షలు కేటాయించారు. 2. వీధి శునకాల కొరకు శివారు ప్రాంతాల్లో డాగ్ షెల్టర్ ఏర్పాటుకు, వాటి సంరక్షణకు అవసరమైన ఖర్చును చేయుటకు ఆమోదం తెలిపారు. 3. 27వ వార్డు శ్రీరామ కాలనీలో రూ.48.90 లక్షలతో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 4. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మూడు కేటగిరీల నాన్ పబ్లిక్ హెల్త్ వర్కర్లకు రూ.3,000 ల చొప్పున వేతన పెంపు నిధులను సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం తెలిపారు. 5. 39వ వార్డు అంబేద్కర్ కాలనీ, సోనియా గాంధీ కాలనీల్లో రూ.36 లక్షలతో సిసి రహదారులు, డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 6. 19వ వార్డు టైపిస్ట్ కాలనీ, చంద్రశేఖర్ నగర్ నందు సిసి రోడ్డు నిర్మాణానికి రూ.25 లక్షలు కేటాయించారు. 7. 28వ వార్డు లక్ష్మిపురం నందు రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి రూ.40 లక్షలు కేటాయించారు. 8. 26వ వార్డు విఠల్ నగర్ నందు రూ.49.50 లక్షలతో సిసి రహదారి, డ్రైనేజీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. 9. 37వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ ట్యాంకు నుండి అశోక్ కోడుమూరు రోడ్డు వరకు పైప్‌లైన్ నిర్మాణానికి రూ.48 లక్షలు కేటాయింపు. 10. ప్రధాన కూడళ్లలో ఎల్‌ఈడి డిస్‌ప్లేలను ఏర్పాటుకు రూ.30 లక్షలు కేటాయించారు. 11. నగర సరిహద్దుల్లో స్వాగత ఆర్చుల ఏర్పాటుకు రూ.30 లక్షలు కేటాయించారు. 12. 50వ వార్డు సంకల్ బాగ్ నందు వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ.49.95 లక్షలు కేటాయించారు.

# దివ్యాంగుల గొంతు కోస్తున్న ముఖ్యమంత్రి

**: పింఛన్ తొలగింపుతో లబోదిబో మంటున్న దివ్యాంగులు**
**: 50 సంవత్సరాలకు పింఛన్ అన్నావు ఎక్కడ ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**



**చిప్పగిరి, డిసెంబర్, 20, ప్రభాతవార్త :** దివ్యాంగుల పింఛన్ తొలగించి, వారి గొంతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోస్తున్నాడని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆరోపించారు. బుధవారం చిప్పగిరి లో ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగులు, (దివ్యాంగులు) పింఛన్లను తొలగించి వారిని అణిచివేతకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. వాళ్ల అధికారులు పింఛన్ తొలగించడంతో ఎవరికీ చెప్పుకోవాలో ఏ అధికారికి చెప్పుకోవాలో అర్థం కాక రోడ్లపై లబోదిపోమంటూ అందువలన చెందుతున్నారని ఇదెక్కడి న్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. వికలాంగులకు తొలగించిన పింఛన్ పునరుద్ధరించేంతవరకు వికలాంగులతో కలిసి పోరాటం చేస్తానని వికలాంగుల పక్షాన అసెంబ్లీలో మాట్లాడుతానని తెలియజేశారు. వాళ్లు పనులు చేయలేక, జీవనస్థితి ఆగమ్య గోచరంగా ఉంటే, పింఛన్ తొలగించి ముఖ్యమంత్రి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా 50 సంవత్సరాలకు బీసీలకు పెన్షన్ అని హామీ ఇచ్చారు, అధికారంలోకి వచ్చిన సంవత్సరం పూర్తయినా కానీ ఇంతవరకు ఒక్క కొత్త పింఛన్ ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. ఇంతవరకు పెన్షన్ అప్లై చేసుకోవడానికి సైట్ కూడా ఓపెన్ చేయలేదని ఇదెక్కడి ప్రభుత్వమని ప్రశ్నించారు. 50 సంవత్సరాలకు పెన్షన్ వస్తుందని, అప్లై చేసుకోవడానికి ఎదురుచూస్తున్నారని అయితే ఇంతవరకు సైట్ ఓపెన్ చేయకపోవడం ఏమిటన్నారు. రైతు భరోసా సంబరాలు చేసుకుంటున్నారు, చాలామంది రైతులకు ఇంతవరకు ఐదువేల రూపాయలు రైతుల ఖాతాలకు జమ కాలేదని దీనిపై దృష్టి సాధించాలన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ ముద్దుబిడ్డ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. చంద్రబాబు మోసాలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజా అభిప్రాయం ముందు ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన అవి సాగవన్నారు. ప్రజా తీర్పు ముందు ఎవరు ఏమి చేయలేరు అన్నారు. వికలాంగులు గోడు చంద్రబాబుకు కచ్చితంగా తగులుతుందన్నారు. ఆలూరు నియోజకవర్గం లో అభివృద్ధి పనులు రోడ్లు, బ్రిడ్జిలు, త్రాగునీరు, విద్య, వైద్యం, పారిశుద్ధం వంటి వాటి పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయాలని అనేకసార్లు కర్నూలు జిల్లా కలెక్టర్ ను కలిసి అభివృద్ధి విషయంలో కోరినట్లు ఎమ్మెల్యే విరుపాక్షి తెలిపారు.

# వచ్చే వారం నుండి.. పల్లెకు పోదాం..!


**: గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం "పల్లెకు పోదాం" 80 మంది స్పెషల్స్ ఆఫీసర్ల నియామకం : కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, ఆగస్టు 20, ప్రభాతవార్త :** గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం వచ్చే వారం నుండి "పల్లెకు పోదాం"వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, గ్రామాలను బాగు చేయాలన్న సత్సంకల్పంతో అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం ఉదయం సునయన ఆడిటోరియంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహణపై 80 మంది పల్లెకు పోదాం స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలలో ఒకసారి పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఇందుకోసం 80 మంది జిల్లా అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించామని కలెక్టర్ పేర్కొన్నారు. ముందు రోజు రాత్రి మాత్రమే ఏ గ్రామానికి వెళ్లాలి అనే సమాచారాన్ని అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.. ఉదయం 8:30 కు గ్రామానికి చేరుకొని ఆ గ్రామానికి సంబంధించిన పాఠశాలలో ప్రార్థన కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.. పల్లెకు పోదాం కార్యక్రమం సందర్భంగా గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అమలవుతున్నాయి, అర్హులు ఎవరైనా మిస్ అవుతున్నారా, పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు హాస్పిటల్, హాస్టల్ తదితర ప్రభుత్వ సంస్థలు ఎలా పనిచేస్తున్నాయి, తాగునీరు పరీక్షిస్తున్నారా, సక్రమంగా సరఫరా అవుతోందా, ప్రజలకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఇళ్ళ నిర్మాణాలు ఎలా సాగుతున్నాయి, రోడ్లు సదుపాయం, మధ్యాహ్న భోజనం ఎలా ఉంది, పారిశుధ్య కార్యక్రమాలు ఏ విధంగా అమలవుతున్నాయి తదితర అన్ని అంశాలు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.. అన్ని శాఖలకు సంబంధించి చెక్ లిస్ట్ లాగా ప్రొఫార్మాలు తయారు చేశామని, ఆయా గ్రామాల్లో ఉన్న సమగ్రమైన పరిస్థితులన్నీ ఆ ప్రొఫార్మాలో పొందుపరచాల్సి ఉంటుందని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ప్రొఫార్మా లను సాఫ్ట్వేర్ లో రూపొందించామని, గ్రామాలను విజిట్ చేసిన తర్వాత ఇందులో వివరాలను అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. తదుపరి ఈ సమస్యలను పరిశీలించి ఆయా శాఖల ద్వారా తగిన పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు ప్రతి నెలా 80 గ్రామాల చొప్పున ఆరు నెలలకు జిల్లాలోని అన్ని గ్రామాలను విజిట్ చేసే విధంగా కార్యక్రమాన్ని రూపొందించామని కలెక్టర్ తెలిపారు.. పల్లెకు పోదాం కార్యక్రమం ద్వారా విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ తయారవుతుందని, ప్రణాళికా బద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం లక్ష్యమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు ఎంపీడీవోలు తమ తమ టీములతో స్పెషల్ ఆఫీసర్ వెంట వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా గ్రామాలకు మంచి చేయాలన్న సంకల్పంతో చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, జెడ్పి సిఈఓ నాసర రెడ్డి , డి టి సి శాంత కుమారి , పిడి హౌసింగ్ చిరంజీవి, , డి పి ఓ భాస్కర్, ఎస్ ఈ ఆర్ డబ్ల్యూ ఎస్ నాగేశ్వరరావు, ఎస్ ఈ పి ఆర్ మద్దన్న, సిపిఓ, జెడి అగ్రికల్చర్ తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణే లక్ష్యంగా అందరూ పనిచేయాలి

**- వినాయక చవితి పండుగ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**



**నంద్యాల టెక్కె, 20 ఆగస్టు, ప్రభాతవార్త:** నేర నియంత్రణే లక్ష్యంగా అందరూ పనిచేయాలని అలాగే రాబోయే వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశించారు. నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్ డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో ఆయా స్టేషన్లల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి సమీక్షించి సలహాలు, సూచనలు చేశారు. మిస్సింగ్ కేసులు, ఫోక్సో, మహిళలపై జరిగే నేరాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఇలాంటి కేసుల్లో సిబ్బందికి బ్రీఫింగ్ చేస్తూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా సమస్యాత్మకమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఉత్సవ కమిటీ, పీస్ కమిటీతో సమావేశం ఏర్పాటు చేసి వినాయక విగ్రహ ప్రతిష్ట నుండి నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించాలన్నారు. సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు పొందుపర్చాలని, ప్రాధాన్యత గల కేసులలో ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఈసమావేశంలో నంద్యాల సబ్‌డివిజన్ ఎఎస్పీ మంద జావళి ఆల్ఫోన్స్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, డీఎస్పీ ప్రమోధ్‌కుమార్, రామాంజినాయక్, శ్రీనివాస్‌తోపాటు ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

# ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బస్తిపాటి



**కర్నూలు ఆగష్టు 20 ప్రబాతవార్త ప్రతినిధి:** ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి సి.పి రాధాకృష్ణన్ ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కలిశారు... ఢిల్లీలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రులు, సహాయ మంత్రులు మరియు ఎన్డీఏ ఎంపీలు రాధాకృష్ణన్‌తో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న ఎంపీ నాగరాజు, సమావేశం అనంతరం రాధాకృష్ణన్ ను కలిశారు.. ఈ సందర్బంగా ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి గా ఎనికైన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# మినిస్టీరియల్ స్టాఫ్‌తో సమీక్ష..

**: ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,**




**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 20 ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వ జన వైద్యశాల నందు మినిస్ట్రీయల్ స్టాఫ్ తో సమీక్షా సమావేశం నిర్వహించి పలు అంశాలలైనా ఐ.వి.ఆర్.ఎస్, సదరం , ఆర్టిఐ, మెడికల్ రీయంబర్స్మెంట్, కోర్ట్ కేసులు, మెడికల్ రికార్డ్ సెక్షన్ సంబంధించిన వాటిపై సమీక్ష నిర్వహించి, ఆసుపత్రికి సంబంధించిన ప్రతి ఫైలు క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో, అర్జీల పరిష్కారంలో పనితీరు మెరుగుపరుచుకుని బాధ్యతాయుతంగా పని చేయాలని అన్నారు. ఐవీఆర్ఎస్ లో వచ్చిన ఫీడ్ బ్యాక్ నివేదికల పనితీరు పై సమీక్ష చేశారు. ప్రభుత్వ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. క్రింది స్థాయి సిబ్బంది పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ఏలాంటి సమస్య అయినా కాలయాపన చేయకుండా వేగంగా స్పందించి చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు పరిష్కారం చూపడంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జ్ సిఎస్ఆర్ఎంఒ, డా.వెంకటరమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ, డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, ఆసుపత్రి ఏ డి, మల్లేశ్వరమ్మ, ఏవో, శ్రీనివాసులు, అకౌంటెంట్, లతీఫ్ బెగ్, మరియు మినిస్ట్రీస్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# యస్ సి మరియు యస్ టి చట్టంపై అవగాహన సదస్సు



**కర్నూలు ఆగష్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి .లీలా వెంకట శేషాద్రి గారి సూచనల మేరకు ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల ప్రధాన అధ్యాపకురాలు డాక్టర్ ఇందిరా ప్రశాంతి గారి అధ్యక్షతన పి.సి.ఆర్ చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ లపై అవగాహన కార్యక్రమాన్ని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎఫ్.ఎ.సి చీఫ్ డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ శివరామచంద్రరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, ఎస్సీ ,ఎస్టీల హక్కులను కాపాడడంలో ప్రభుత్వ యంత్రాంగం, పోలీసు శాఖ ,ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు తమ వంతు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు .లీగల్ సర్వీసెస్ యూనిట్ సభ్యులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్ట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం. ఇందిరా శాంతి మాట్లాడుతూ కళాశాలలో అందరూ కలిసిమెలిసి ఉండాలని కులం పేరుతో దూషించడం అలాంటివి చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు వెంకటస్వామి, ఆర్ కామ్లి నాయక్ , జి .హేమంత్, రోషన్న తదితరులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పైన అవగాహన కల్పించారు.

# ఎభూములను పరిశీలించిన జేసి



**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 20, ప్రభాతవార్త:** గడివేముల మండలం గని గ్రామం నందు గతంలో సర్వే నెం. 748ఏలో 599,60 ఎకరాల భూమి ఏపిఎస్పీసీఎల్ సోలార్‌కు కేటాయించారు. ఈభూమిని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ బుధవారం క్షత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన కేటాయించిన భూముల మ్యాపులను, వాటి సరిహద్దులను పరిశీలించారు. సోలార్‌కు కేటాయించిన భూమికి సంభంధించి క్షత్రస్థాయి సంభంధజత అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.